

## కలెక్టర్ ను కలిసిన ఎంపీ

కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 19 :నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిస్థి తులపై, పసుపు బోర్డు ప్రారంభోత్సవం విష యాలపై చర్చించారు.

కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముట్టడి 5

ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం I 20 I జూన్ I 2025 పేజీలు 7



# మద్యం అమ్మితే లక్ష జరిమానా

- ఏడు చెప్పు దెబ్బలు కూడా
- రాజంపేట మండలం కొండాపూర్ పరిధిలోని మూడు గ్రామ పంచాయతీల వినూత్న నిర్ణయం
- బెల్ట్ షాపుల నిర్వహణ సమాచారం ఇస్తే 10వేల నజరానా







రాజంపేట జూన్ 19 (ప్రజాజ్యోతి)

కథనం 6వ పేజీలో..





# రాస్తారోకో





- మృతుడి కుటుంసభ్యులు, బంధువుల ఆందోళన
- మల్లయ్యపల్లి గేటు వద్ద కారు ప్రమాదంలో పీర్య మృతికి నిరసన
- న్యాయం చేయాలని ఎల్లారెడ్డి -మెదక్ రహదారిపై బైఠాయింపు
- విషయం తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకున్న సీఐ
- హామీ మేరకు శాంతించిన ఆందోళనకారులు ● ఆందోళన విరమణ
- కాగా ట్రాఫిక్ కు అంతరాయం.. నిలిచిన వాహనాలు

( ఎల్లారెడ్డి జూన్- 19(ప్రజా జ్యోతి) ... కథనం 5వ పేజీలో..



## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్

నిజామాబాద్ సిటీ, ప్రజాజ్యోతి, జూన్ 19 :సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వై స్ చైర్మన్ గా మాచర్ల సాయికి రణ్ గౌడ్ నియామకమయ్యారు.సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమ గౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమేష్ లు జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

**జిల్లా మలేరియా అధికారి తుకరం రాతోడ్.**

కమ్మర్ పల్లి జూన్ 19 ,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం లో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గురువారం రోజున జిల్లా మలేరియా అధికారి తుకరం రాథోడ్ సందర్శించారు. కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించి వైద్య సిబ్బందికి అవగాహన కలిగించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమల నియంత్రణ మలేరియా,డెంగ్యూ నిర్మూలన కార్యక్రమాలు ప్రతి మంగళవారము, శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాల గురించి తెలియజేశారు ఇంటింటికి తిరిగి ప్రజలకు జాగ్రత్తలు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ dr. నర సింస్వామి, ఆరోగ్య విస్తరణ అధికారి మారుతి,రమణ, సూపర్ వైజరు కృష్ణవేణి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ

ఏర్గట్ల : జూన్ 19 (ప్రజాజ్యోతి): పార్లమెంటరీ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఏర్గట్ల మండల కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కాపీలు, పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగా మోహన్, ఉపాధ్యక్షుడు సుమన్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు మోహన్ రెడ్డి, శివానోళ్ల రాజు, జూంగాల గణేష్, పుల్లూరి గణేష్, మెరుగు మహేష్ , బద్దం కిషన్, మమ్మాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఒలింపిక్ రన్ ఏర్పాట్లు పూర్తి

**ఈగ సంజీవ్ రెడ్డి**



నిజామాబాద్ స్పోర్ట్స్, ప్రజాజ్యోతి, జూన్ 19 :జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించబోయే ఒలంపిక్ రన్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి తెలిపారు. ఈ ఒలంపిక్ రన్ రాజ రాజేంద్ర చౌరస్తా నుండి ప్రారంభమై గాంధీచౌక్, బస్టాండ్ మీదుగా కలెక్టర్ గ్రౌండ్ కు చేరుకుంటాదని తెలిపారు.నగరంలోని రాజకీయ ప్రముఖులు, వివిధ క్రీడ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ పాఠశాల విద్యార్థులు,వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, ఒలంపిక్ రన్ లో పాల్గొంటారని తెలిపారు.అలాగే ఈ రన్ లో జిల్లా, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొని ఒలింపిక్ రన్ ను విజయవంతం చేయాలనీ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు కోరారు.రన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, రాజకీయ ప్రముఖులు క్రీడా ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ సమావేశంలో లో చైర్మన్ లింగయ్య,కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, భూమా రెడ్డి, గాదరి సంజీవరెడ్డి, స్వామి కుమార్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఆర్మూర్,జూన్19( ప్రజాజ్యోతి)ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు అనారోగ్యం సోకి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడంతో వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం చెక్కులు మంజూరు కావడంతో వాటిని గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, గోవింద్ పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బండమీది గంగాధర్, నోముల నవీన్, మోజెస్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

ఆర్మూర్, జూన్ 19 ప్రజా జ్యోతిహైదరాబాద్ నగరంలోని గాంధీ భవన్లో ప్రియతమ నాయకుడు,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ ,పుట్టిన రోజు వేడుకలకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్,అద్లూరి లక్ష్మణ్ ఎంపీ అనిల్, వారితోపాటు పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ,



## బంజారా సేవా సంఘం అధ్యక్షుడి ఎన్నిక

ఏర్గట్ల జూన్ 19: (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో గురువారం బంజారా సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సంఘ సమావేశంలో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఏర్గట్ల మండల అధ్యక్షుడిగా భూక్య ఆంజనేయులు ని నియమించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా మాలవత్ భీమా నాయక్, ఉపాధ్యక్షుడుగా సంతోష్ నాయక్, భీముడు నాయక్, కోశాధికారి గా రవి నాయక్, ముఖ్య సలహాదారులుగా దయానంద్, జాయింట్ సెక్రటరీ గా బాధవత్ శివ నాయక్, భూక్య శ్రీధర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, జగన్ నాయక్ లను ఎన్నుకున్న తండా వాసులకు, నూతన కార్యవర్గానికి సహకరించిన భూక్య లక్ష్మణ్ నాయక్, ఏడిఈ చంద్రు నాయక్, బాధవత్ శర్మన్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైండోవర్ చేస్తామని హెచ్చరిక



గురువారం బాల్కొండ పోలీస్ స్టేషన్ నందు ఆర్మూర్ రూరల్ సీఐ కే శ్రీధర్ రెడ్డి గారు బాల్కొండ మండల పరిధిలోని డీజే సౌండ్ సిస్టం ఓనర్లను పిలిచి సూచనలు ఇవ్వడం జరిగింది ఏమనగా ఎవరు కూడా డీజే సౌండ్ సిస్టం నీ పెట్టకూడదని వారిని బాల్కొండ ఎమ్మార్వో శ్రీదర్ గారి ముందర బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. బాల్కొండ జూన్ 19 ప్రజా జ్యోతి (రూరల్):



## రోగులకు పండ్ల పంపిణీ..

బాల్కొండ ఆర్ సి జూన్ 19 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో గోన్ గోపుల గ్రామంలోభారత జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు,లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా భీంగల్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం హాస్పిటల్ లలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్కొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సేపూర్ చరణ్ గౌడ్,భీంగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్ది అవినాష్,మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విజయ్,జాన్సన్,సాయి,దినేష్, కిరణ్,శ్రీను,భూషణ్,జిక్కీ,గంగాధర్,కిషన్,రాజు, ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ లో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ గారు నిరంతరం దేశ అభివృద్ధి వైపు చూసే వ్యక్తి అని, కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజలతో మాట్లాడి ప్రజల సమస్యలు తెలుసుకున్న నాయకుడని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, రాహుల్ గాంధీ గారీ ఆశయాలను ఆలోచన విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువెళుతుందని, రాహుల్ గాంధీ గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ

## నేడు జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 19:పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణలో తలెత్తే ముంపు సమస్యపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టుతో తలెత్తే ముంపు సమస్యలపై ఈనెల 25 ప్రధాని నరేంద్ర మోదీ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశమవుతున్న నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, ముంపు బాధితులు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేస్తే భద్రాచలం రామాలయంతో పాటు మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం నుంచి ఏటూరు నాగారం వరకు గోదావరి తీరంలోని వందలాది గ్రామాలు ముంపునకు గురవుతాయని ఈ సమస్యలపై సమావేశంలో చర్చిస్తామన్నారు. అలాగే భద్రాచలంలో అంతర్భాగంగా ఉన్న పురుషోత్తపట్నం, గుండాల గ్రామాలు, భద్రాచలం సమీపంలోని ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకల పాడు గ్రామాలు ఏడు మండలాల విలీనం తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కలిశాయని తెలిపారు. ఈ ఐదు గ్రామాలు ఏపీలో కలిసిన కారణంగా భద్రాచలం రాముడికి చెందిన వెయ్యి ఎకరాల భూములో ఏపీలో కలిశాయని, భద్రాచల రాముడు తెలంగాణలో ఉంటే ఆయన భూములు ఏపీలోకి వెళ్లాయిన్నారు. దీంతో ఈ ఐదు గ్రామాల ప్రజలు విద్య, వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆపద సమయాల్లో 80 కి.మీ.ల దూరంలో ఉన్న చింతూరు నుంచి అంబులెన్స్ రావడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఈ సమస్యలపై జాగృతి నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి ఈనెల 25న ప్రధాన మంత్రి అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో ప్రధాని ఎదుట పెట్టాల్సిన డిమాండ్లపై తీర్మానాలు చేస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లోని పోలవరం ముంపు ప్రాంతాల ప్రజలతో పాటు ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## దీపక్‌కు సన్మానం

నిజామాబాదు రూరల్ ఆర్ సి ప్రజాజ్యోతి .. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇటీవలి సూపర్డెంట్ గా పదోన్నతి పొందిన దీపక్ గారిని నిజామాబాద్ జిల్లా టిజిపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపిరెడ్డి కస్తూరి శ్రీనివాసులు సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది



# 2,38,247 మంది రైతులకు.. రూ. 214.56 కోట్లు జమ

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 19 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు జిల్లాలోని 2,38,247 మంది రైతుల ఖాతాలలో రూ. 214.56 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.వానాకాలం – 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. నాలుగు రోజుల వ్యవధి లోనే మొత్తంగా జిల్లాలో 2,38,472 మంది రైతుల ఖాతాలలో రూ. 214 కోట్ల నిధులు జమ అయ్యాయని జిల్లా పాలనాధికారి వివరించారు. రైతులు కొత్త పాస్ బుక్కులు(05.06.2025 రోజు వరకు) వచ్చిన వారు వ్యవసాయ విస్తీర్ణాధికారులను కలసి సరైన పత్రాలను సమర్పించాలని అన్నారు. వాడుకలో ఉన్న బ్యాంకు అకౌంట్ నెంబర్లను అందించాలని కలెక్టర్ సూచించారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



బాల్కొండ ఆర్ సి జూన్ 19 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఈరోజు భీమ్గల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి.పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్.ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు.ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్.యువజన కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షులు చరణ్ గౌడ్.మండల యువజన అధ్యక్షులు అవినాష్. జేమ్స్.దావుద్.కిషన్.గంగాధర్.విజయ్.సేవాలాల్.శ్రీను.నవీన్.మోహన్.దినేష్.కిరణ్.భూషణ్.రాజన్న.నరసయ్య.అశోక్.రాజేందర్.రోహిత్.భార్గవ్. తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ




బాల్కొండ ఆర్ సి జూన్ 19 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం, పురనిపేట్ గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యం లో గవర్నమెంట్ స్కూల్ పిల్లలకి డ్రెస్ లు ఎంపీడీవో సంతోష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ పురాణి పెట్ లో ఉన్న పిల్లలందరూ గవర్నమెంట్ స్కూల్ కి పంపించాలని చెప్పడం జరిగింది మరియు పిల్లలు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరిగింది పిల్లలు టీవీ లు మొబైల్ చూడకుండా చదువు పై శ్రద్ధ చూపాలి అని చెప్పడం జరిగింది గ్రామం లో. మహిళా సంఘాలు రుణాలతో పాటు సంఘం సమావేశం లో ఆరోగ్యం గురించి& సామాజిక అభివృద్ధి అంశాలు గురించి & స్కూల్ పిల్లలను గవర్నమెంట్ స్కూల్ కి పంపాలని సంఘం సమావేశం లో మాట్లాడుకొని తీర్మానం చేసుకోవాలని చెప్పడం జరిగింది మరియు ప్రభుత్వ పథకాలను గ్రామం లో. మహిళా సంఘాల సభ్యులు యువకులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్య క్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్ సినియార్ సీసీ లు కుంట శ్రీనివాస్ పురస్తూ నరేష్ & స్కూల్ హెడ్ మాస్టర్. వీడీసీ అధ్యక్షులు శ్రీనివాస్ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. దైడి.సురేష్, శీరం అను సాగర్ & శివ క్రాంతి గ్రామ కార్యదర్శి జితేందర్ ఐకేపీ వి వో ఏ కృష్ణ సాగర్. వి వో. అధ్యక్షులు.శ్యామల,ఐకేపీ మహిళలు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 19 :ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 64 మందికి 22,28,000 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడిందని, తులం బంగారం హామీకీ తూట్లు పొడిచారాని ఎద్దేవ చేసారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 19.గురువారం బాన్సువాడ పట్టణంలోని ఐదో వార్డులో ఏషాల శైలజ భాస్కర్ ఇందిరమ్మ ఇల్లు ముగ్గు వేయడం జరిగింది ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడా భాస్కర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్ మున్సిపల్ వర్డ్ ఇంచార్జ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్19. గురువారం బాన్స్ వాడ నియోజక వర్గంలో తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు జరపడం జరిగింది ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఫ్ , కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బిన్ మోసీన్ ,సొసైటీ అధ్యక్షులు కృష్ణ రెడ్డి , షాహబ్ , నార్ల సురేష్ , రవీందర్ ,వాహబ్ , షోయెబ్ , మోహన్ నాయక్ ,తదితరులను పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలు పంపిణీ

బాన్సువాడ మండలఎంఈఓ





నాగేశ్వరరావుబాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 19.బోర్లంస్కూల్ రీఓపెనింగ్ తర్వాత ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకువరకు విద్యార్థినివిద్యార్థులకు స్కూల్ నోట్బుక్ యూనిఫార్మ్స్ పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్కు హాజరై ఉత్తీర్ణ శాతాన్ని పెంచాలని పేర్కొన్నారు అంతనం మిడ్ డే మీల్స్ ను ఆకస్మికంగాతనిఖీ చేసివిద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించడం పట్ల హెచ్ఎం సాయిరాం మహాదేవ్ సార్ ను అభినందించడం జరిగింది స్థానిక నాయకులు దేవేందర్ రెడ్డి ఇక్కడ స్టాఫ్ కొరత ఉందని అడిగిన వెంటనే ఒక టీచర్ను డిప్యూటేషన్ పైఈ స్కూల్కు రెండు మూడు రోజుల్లో పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది స్కూల్ డెవలప్మెంట్ విషయంలో తాను ఎల్లవేళలా అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీపార్టీ మండల సీనియర్ నాయకులు పెద్ద పట్లోళ్లదేవేందర్ రెడ్డి బాన్సువాడ మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు బోర్లం ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సాయిరాం మహాదేవ్ సార్ బొర్లం మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్ బోర్లంమజీద్ కమిటీ మాజీ సదర్ షేక్ మహబూబ్ మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలుమాజీ వార్డు సభ్యులు మన్నే నాగభూషణం మరో వార్డు సభ్యులు ఎర్రోళ్ల బాలు ఎస్ఎంసి చైర్మన్ మన్నే నగవ్వ సూకురు అశోక్ పోతరాజు లింగం,మన్నేబాగయ్యతల్లిదండ్రులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం

బీర్కూర్ ప్రజా జ్యోతి జూన్ 19 బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.మండల పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజి ఎంపీటీసీ సందీప్, మండల యూత్ నాయకులు మీయపురం శశికాంత్, సీనియర్ నాయకులు అంబిలి బస్వరాజ్, కోరిమె రఘు, మానేపురం సాయికుమార్, బ్రహ్మయ్య, గౌండ్ల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీ

**- సికింద్రాబాద్ యశోద ఆస్పత్రి వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్**




రామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19.సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో తీవ్రమైన ఎడమ కాలు నొప్పి, వాపు, ఫుట్ అల్సర్ వంటి గాయాలతో బాధపడుతున్న పల్లె రాములు ( 49 ) సర్జరీ చేసి విజయవంతంగా ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ యశోద కన్సల్టెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్, ఎండో వాస్సులర్ సర్జన్, డయబెటిక్ ఫుట్ స్పెషలిస్ట్ నేతృత్వంలోని ఉత్తమమైన నిపుణుల బృందం ఎడమ సాధారణ ఇలియాక్ ధమని (సి.ఐ. ఏ) స్టెంటింగ్, సాధారణ తొడ ధమని, ఉపరితల తోడ ధమని (ఎస్.ఎఫ్.ఏ) ఫిమోరల్ అర్డరీ (ఎస్.ఎఫ్.ఏ. పూర్వ టిబియల్ ఆర్టరీ (ఏ.టి.ఏ) యాంజియోప్లాస్టీ వంటి చికిత్సను ఎటువంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా పూర్తయిందన్నారు. రాములు పల్లె కుడి కాలి బొటనవేలుకి గాయం కావడంతో కుడి కాలు నొప్పి, వాపు, పాదంలో పుండు వంటి సమస్యలతో 11 ఏప్రిల్ 2025 హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. పేషంట్ కి పెరిఫెరల్ ఆర్ధరీ డిసీజ్ (పి.ఏ.డి.) ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. వ్యాధి యొక్క తీవ్రత దృష్ట్యా, అనుభవంతులైన వైద్య బృందం ఐవీ యాంటీబయాటిక్స్ తో చికిత్స అందించినట్లు తెలిపారు. పేషంట్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడానికి, లక్షణాల నుండి ఉపశమనం పొందేందుకు స్టంటింగ్. యాఇజియోప్లాస్టితో సహా సమర్థవంతమైన వాస్కులర్ సర్జరీని చేయడం జరిగిందన్నారు. ఈ కేసు ముదిరిన వయస్సు, మధుమేహంతో కూడిన తీవ్రమైన పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధికి ఒక అద్భుతమైన ఉదహారణ అని తెలిపారు. ఖచ్చితమైన ప్రణాళిక నిర్ధారనతో మేము రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించగలిగామని తెలిపారు. అనుభవంతులైన వైద్యుల పర్యవేక్షణలో మల్లయ్యా త్వరగా కోలుకుని ఏప్రిల్ - 12, 2025 న డిశ్చార్జ్ అయ్యారన్నారు. గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగాడ, మలక్పేట, హైటిక్ సిటీ), 5వేల పడకలు కలిగి ఉన్న అతి పెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికి చేరువలో కార్పోరేట్ వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుందన్నారు. అరుదైన, సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తున్నామని వివరించారు. యశోద హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్19. గురువారం యోగ టీచర్ ఓట్లం శ్రీనివాస్ బాన్సువాడ మండల పరిషత్ మీటింగ్ హాల్ లో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేడం మాట్లాడుతూ యోగ అనేది నేటి కాలంలో అందరు చేయవలసిన అవసరం ఉందని అందువలన శారీరక,మానసిక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.తేది.21.6.2025 రోజున బాన్సువాడ లోని అంబేద్కర్ భవన్ లో జరిగే యోగ కార్యక్రమానికి ఉదయం 7 గంటల కల్లా ప్రజా ప్రతినిధులు,ప్రజలు,అధికారులు,మీడియా సోదరులు అందరు తప్పక హాజరు కావాలని కోరారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

రాజంపేట జూన్ 19 (ప్రజా జ్యోతి)రాజంపేట మండల పరిధిలోని గుండారం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామస్తుల భద్రతా చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుళ్లు చిరంజీవి, చరణ్ పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై వివరంగా వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ అవసరం, శ్రద్ధగా డ్రైవింగ్ చేయడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. అలాగే సీసీ కెమెరాలు నేరాల నిరోధనలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయో వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని వారు కోరారు.





## దౌర్జన్యంగా ప్రభుత్వ వైద్యాధికారిపై దాడి

*** నిరసనగా వైద్య సిబ్బంది ధర్నా**

రామారెడ్డి మండలం జూన్19 (ప్రజా జ్యోతి)ఈనెల 17 వ తేదీన రాత్రి సుమారు 8:45 సమయంలో కామారెడ్డి కల్కినగర్ లో నివాసం ఉంటున్న రామారెడ్డి వైద్యాధికారి డా.సురేష్ ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా దాడి చేసిన దేవునిపల్లి పిహెచ్ సి డీఈఓ రాజు (మాజీ రామారెడ్డిఉద్యోగస్తుడూ)అదేవిధంగా జుక్కల్ ప్రభుత్వ హాస్పిటల్ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే సుభాష్ వీరు ఇద్దరు అసభ్యకర పదాలతో, వ్యక్తిగత కారణాలతో, లేనిపోని అపనిందలు డాక్టర్ పై మోపి,దాడి చేశారు.ఈ యొక్క దాడి లో డాక్టర్ కి స్వల్పంగా గాయాలు అయ్యాయి. ఈ యొక్క దాడిని ఏకధాటిగా రామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది అందరూ ఖండిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్ స్పందించి, దాడి చేసిన ఇద్దరిపై కట్టిన చర్యలు తీసుకోవాలని మేము అందరం కోరుతున్నాం. వీరి ఇద్దరి పై చర్యలు తీసుకొని యెడల జిల్లావ్యాప్తంగా అందరం ధర్నాలు చేస్తూ అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల సిబ్బందిని ఏకాదాటి పై తీసుకు వచ్చి,న్యాయం జరిగేంత వరకు పోరాటం చేయటం జరుగుతుందని మునుముందు వైద్య సిబ్బంది కి ఎలాంటి ఇబ్బంది. కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, వారిపై చర్యలు తీసుకొని యెడల మునుముందు ధర్నాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ధర్నాలో రామారెడ్డి సిబ్బంది తో పాటు అన్నారం పభుత్వ వైద్య సిబ్బంది. రాజంపేట ప్రభుత్వ వైద్య,బిక్కనూర్ వైద్య సిబ్బంది.కామారెడ్డి అర్బన్ వైద్య సిబ్బంది. పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

## అధికారులతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 పై జిల్లా స్థాయి వర్క్ షాప్ జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున అపరిశుభ్రవాతావరణంలో వ్యాధికారక క్రిములు అభివృద్ధి చెంది వ్యాధులను వ్యాపింపాచేస్తాయని అధికారులు అప్రమత్తంగా ఉండి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాలలో క్రమం తప్పకుండా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగి మనుషులను కుడితే మలేరియా మరియు డెంగ్యూ వ్యాధులు వస్తాయని డ్రైనేజిలను శుభ్రపరచాలని, పల్లపు ప్రాంతాలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, ఆయిల్ బాల్స్ వెయ్యాలని, ఫాగింగ్ చేయాలని, ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే గ నిర్వహించలన్నారు. డోర్ టు డోర్ తిరిగి చెత్తను సేకరించి చెత్తను వేరు చేయాలని అన్నారు. అన్నిఅంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్ళు, గురుకుల్లాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హై రిస్క్ ప్రాంతాలైన కామారెడ్డి అర్బన్, దేవునిపల్లి, రామారెడ్డి, మండలంలోని అన్నారం తో పాటు లింగంపేట్, మాచారెడ్డి, నిజాంసాగర్ ప్రాంతాల్లో ముందస్తు డెంగ్యూ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణ పై జిల్లాస్థాయి మరియు అన్ని పీహెచ్ సి స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని స్థాయిల ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. త్రాగునీటి సరఫరా పైప్ లైన్లు లీకేజై కలుషితం కాకుండా జాగ్రత్త పడాలన్నారు. అన్ని తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. ఇందిరమ్మ గృహా నిర్మాణాలు ప్రభుత్వ ప్రతిష్టత్మక కార్యక్రమమని, జిల్లాకు మంజూరైనా ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా జరగాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పరదర్శకంగాచేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక జరిగి ఇంకా ఇంటి నిర్మాణానికి మార్కింగ్ కానీ ఇండ్ల మార్కింగ్ వెంటనే చేపట్టాలని అన్నారు. అలాగే చాలా మండలాల్లో ప్రారంభించిన ఇండ్లు రూఫ్ లెవల్ వరకు వచ్చాయని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పీడీ హౌసింగ్, ఎంపిడిఓలు రెగ్యులర్ గా సమీక్షించాలని ఆదేశించారు.ఉపాధిహామీ కూలీల ప్రతిరోజూ కూలి అధికంగా పొందేలా పనులు చేపట్టాలని అన్నారు. రైతులకు పంట దిగుబడి పెంచేలా ఫామ్ పాండ్ ల నిర్మాణం, ఉద్యనవన తోటల పెంపకం, నీటిగుంతల నిర్మాణం అలాగే నిర్దేశిత లక్ష్యం మేర ఇతర పనులు చేపట్టాలని అన్నారు. భూగర్భలోకి నీరుఇంకి భూగర్భ నీటిమట్టం పెరిగేలా గ్రామాల్లో బోర్ వెల్స్ వద్ద సామూహిక ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాలు, ఇండ్లలలో వ్యక్తిగత ఇంకుడుగుంతలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడిఓ లు పర్యవేక్షించాలని అన్నారు. ఈజీఎస్ లో చేపట్టిన గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలన్నారు. మెగా ప్లాంటేషన్ చెయ్యాలని, అవెన్యూ ప్లాంటేషన్, ఇండ్లలో, కార్యాలయలు, సంస్థలలో మొక్కలు నాటాలన్నారు.ప్రతీ మండలంలో ఒక సామాజిక మరుగుదొడ్ల కాంప్లెక్స్ నిర్మించాలన్నారు.స్వయం సహాయక బ్యాంక్ లింకేజీ టార్గెట్ ను నెలలవారి లక్ష్యంతో పూర్తి చేయాలన్నారు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ స్టిచ్చింగ్ రెండవ విడుతా ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలన్నారు.బ్యాంక్ లింకేజ్ రుణాలు అందించడం అలాగే వాటి రికవరీ గురించి మరియు స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పై ఐకేపి సిబ్బందితో ఎంపీడిఓలు, ఏపీఎం లు రివ్యూ చేయాలన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయబోయే 3 పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడా సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, డీపీఓ, సంభంధిత శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు,. ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే కుల సంఘాల అభివృద్ధి

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణ



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కుల సంఘాల సమిష్టి ఐక్యత కృషితోనే అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆహ్వానం మేరకు పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే సహకారంతో, ఆయన సొంత నిధులతో రేకుల షెడ్డు ను నిర్మించి ప్రారంభించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆలయాలు, అభివృద్ధిలో తన సొంత నిధుల నుండి కుల సంఘాలను ఆదుకోవాలని ఉద్దేశంతోనే ప్రణాళికతో ముందస్తుగా వారికి సహకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా వైద్య రంగాలలో సత్తా చాటి రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేస్తే మీరు ఇతరులకు సహకరించగలరని ఆయన అన్నారు. జంగంపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం తో పాటు ఇతర కుల సంఘాల కోరిక మేరకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు



## పదవ తరగతి టాపర్కు నగదు అందజేత

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2024_25 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఊడెం రాహుల్ కు దోమకొండకు చెందిన హైదరాబాద్ వాసి కంది రవి నాన్నమ్మ కంది వడ్ల ఆగయ్య గారి నర్సమ్మ జ్ఞాపకార్థం 5116/- రూపాయల నగదు పారితోషికం అందించారు. గురువారం పాఠశాల ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ విద్యార్థి 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధా, లక్ష్మీ ,ఉపాధ్యాయులు పన్యాల బాపురెడ్డి, బాలకిషన్, నిర్మలా, తపస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శర్మ, మొదలగు వారు పాల్గొన్నారు.



## కామరెడ్డి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముట్టడి

కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 19.కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ చాంబర్ ను మున్సిపల్ కార్మికులు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుందారం రాజనర్సు మాట్లాడుతూ. గురువారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు కమిషనర్ కు ఎస్ఐలకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించకపోవడంలో విఫలమైనట్లు తెలిపారు.దానికి తోడు కార్మికులకు కొత్త సమస్య లు తీసుకురావడం వలన ఆగ్రహించిన మున్సిపల్ కార్మికులు మున్సిపల్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ము న్సిపల్ కార్మికులందరూ మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ను గురువారం ముట్టడించడం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు రావలసిన నెలకు నాలుగు సెలవులను ఆదివారం నాడు రద్దు ఆరోగ్యరీత్యా లేదా కుటుంబ సమస్యలతో ఉన్న కార్మికుడికి బదిలీ పెట్టుకున్న అవకాశాన్ని కల్పించాలని పాత కార్మికులను తీసుకోవాలని అన్నారు. ట్రాక్టర్లకు డ్రైవర్లు ఆటో లకు డ్రైవర్లకు ఇన్సూరెన్స్ చేయిస్తానని అలాగే బండ్లను ఫిట్నెస్ చేపియాలని వారు డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ రాజేందర్ రెడ్డి ఆదివారం సెలవు ఇస్తానని పీఎఫ్, ఈఎస్ఐ తొందరగా క్లియర్ చేస్తానని బండ్లను ఫిట్నెస్ చేసి చేయిస్తానని బదిలీ పెట్టుకునే అవకాశాన్ని సంబంధ అధికారులు తెలుసుకొని పెట్టుకునే అవకాశం కల్పిస్తానని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు వారింట్లో ఉద్యోగం పెట్టుకునే విధంగా చూస్తాన ని వారు మాట ఇవ్వడంతో ఈ ముట్టడిని తాత్కాలి ఆపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూదం అరుణ్ ,మున్సిపల్ యూనియన్ నాయకులు సంతోష్, దీవెన, శివరాజవ్వ, సావిత్రి, ఇంద్ర, బైండ్ల సులోచన, జ్యోతి ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంసభ్యులు, బంధువుల రాస్తారోకో

## * పోలీసుల జోక్యంతో ధర్నా విరమణ

ఎల్లారెడ్డి జూన్- 19(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్లయ్యపల్లి గేట్ వద్ద బుధవారం రాత్రి 9 గంటలకు జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందిన పీర్య కుటుంబ సభ్యులు గురువారం ఉదయం ఎల్లారెడ్డి మెదక్ రహదారిపై మృతుల కుటుంబాలు ఆందోళనకు దిగారు. కారు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.దీంతో మెదక్ ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై బొజ్జ మహేష్ ఘటన స్థలానికి చేరుకొని... బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని రహదారిపై ఆందోళన కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని కోరినప్పటికీ ఆందోళనకారులు వినలేదు. అనంతరం సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ రవీందర్ నాయక్ రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులతో మాట్లాడి గుత్తేదారులకు పిలిపించి తమకు న్యాయం జరిగేలా చూస్తారని హామీ ఇవ్వడంతో సంతృప్తి చెందిన మృతుల కుటుంబాలు రాస్తారోకో విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.





## 61 దరఖాస్తుల స్వీకరణ

రామారెడ్డి జూన్ 19 (ప్రజాజ్యోతి)రామారెడ్డి మండలం మోషన్ పూర్ గ్రామానికి చెందిన రైతుల భూముల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల ద్వారా 61 దరఖాస్తు స్వీకరించినట్లు ఆర్ ఐ.బి.రవి కాంత్ తెలిపారు,ఈ సదస్సులో రెవెన్యూ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటుకు దీటుగా బోధన

నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు గురువారం ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంపీడీఓ ప్రభాకర్ చారీ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని,ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలలో బోధన ఉంటుందని,ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ పిల్లలను చేర్పి నాణ్యమైన విద్యను పొందాలని సూచించారు.ప్రభుత్వ కాలేజీలో ఉచిత పుస్తకాలు,స్కాలర్‌షిప్ వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు.కళాశాలలో ఇప్పటివరకు మొదటి సంవత్సరంలో 65 అడ్మిషన్ నమోదు అయ్యాయని,11 మంది అధ్యాపకులు ఉన్నారని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం వినతి



నాగిరెడ్డిపేట్, జూన్1 9 ( ప్రజా జ్యోతి):ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి పోచారం గ్రామ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పోచారం గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు విషయాలతో కూడిన వినతి పత్రాన్ని అందజే శారు.ఈ సందర్భంగా గంగపుత్రుల సంఘం కమిటీ హాల్,బతుకమ్మ మెట్లు,పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎమ్మెల్యేకు విన్నవించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను పోచారం గ్రామం నుంచి తరలించేలా చొరవ చూపాలని విన్నవించారు.

### భగీరథ నీటి సరఫరాలో రెండు రోజులపాటు అంతరాయం

గ్రామ పంచాయితీ బోర్లను వినియోగించుకోవాలి బాన్సువాడ డివిజన్ ఈఈ స్వప్న ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 19జుక్కల్, బాన్సువాడ,బోధన్, ఎల్లారెడ్డి నియోగజికవర్గంలోని గ్రామాలకు రెండు రోజులు పాటు నీటి సరఫరా నిలిపిపోయిందని అని మిషన్ భగీరథ బాన్స్ వాడ డివిజన్ ఈఈ స్వప్న తెలిపారు.జుక్కల్ నియోజికవర్గంలో పరిధిలోని మిషన్ భగీరథ సింగూరు 145 ఎం ఎల్ డి వాటర్ ప్లాంట్ ప్రధాన పైపు లైన్ మెంటనెన్స్ మరమ్మతుల నిర్వహణ నిమిత్తం పంపు మోటార్లను నిలిపివేయడం జరిగిందని తెలిపారు.కావున జుక్కల్,బాన్సువాడ, బోధన్ , ఎల్లారెడ్డి నియోజకవర్గల పరిధిలోని గ్రామాలకు ప్రతీ రోజు అందించే నీటిసరఫరాలో అంతరాయం కలుగుతోంది.కావున గ్రామాలలోని గ్రామ పంచాయితీలోని బోర్లను వినియోగించుకోవాలని కోరారు.

# 110 సెల్ ఫోన్ల రికవరీ

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 19.జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు.ఫోన్ పోయిన,చోరికి గురైనా డబ్ల్యూ డబ్ల్యూ. సి ఈ ఐ ఆర్, జీవో వీటి. ఇన్ లొ రిజిస్టర్ చేసుకోవాలి.మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం జిల్లా ఎస్పీ ఐపీఎస్, యం. రాజేష్ చంద్ర, వెల్లడి సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 110 మొబైల్ ఫోన్లను ( సుమారు 16 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరిగింది.అని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3263 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే అది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సీఈఐఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉన్నది.జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత (10) రోజులలో ఈ టీం అధికారులు 110 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా 110 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ బాలరాజ్ ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంబంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.అని జిల్లా ఎస్పీ మొబైల్ బాధితులకు తెలిపారు.

# మద్యం అమ్మితే లక్ష జరిమానా

## ఏడు చెప్పు దెబ్బలు కూడా

**పంచాయతీల తీర్మానం**

**బెల్ట్ షాపుల సమాచారం ఇస్తే 10వేల నజరానా ప్రకటించిన గ్రామస్తులు**



రాజంపేట జూన్ 19 (ప్రజాజ్యోతి) రాజంపేట మండలంలోని కొండాపూర్ పరిధిలోని మూడు గ్రామ పంచాయతీలు వినూత్న నిర్ణయం తీసుకున్నాయి. గ్రామాల్లో మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధిస్తూ, ఎవరైనా మద్యం అమ్మితే గ్రామ నడిబొడ్డున ఏడు చెప్పు దెబ్బలు, ఒక లక్ష రూపాయల జరిమానా విధించాలని పంచాయితీల తీర్మానం చేశాయి. మద్యం వల్ల యువత బానిసలవుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. కుటుంబాలలో గొడవలు, విడాకులు పెరుగుతున్నాయి. పచ్చని పల్లెలు మద్యం మత్తులో చెరిపోతున్నాయని భావించిన గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఈ తీర్మానానికి మద్దతు తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయించేవారిని గుర్తించి సమాచారం ఇచ్చిన వారికి రూ.10,000 నజరానా ఇస్తామని గ్రామస్తులు ప్రకటించారు. ఇప్పటికే బెల్ట్ షాపులను స్వయంగా మూసివేసి, మద్యం అమ్మకాలను పూర్తిగా నిలిపివేసినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో గ్రామంలో ప్రశాంతత నెలకొందని, గతంలో తరచుగా జరిగే గొడవలు, హంగామాలు ఇప్పుడు తగ్గిపోయాయని గ్రామస్తులు చెబుతున్నారు. తాగుడుతో ఏర్పడే ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ విభేదాలను అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామస్థుల వ్యాఖ్యలు (బైట్స్): "తాగుడు మానేసి గెలుదాం అనుకుంటున్నాం. కొడుకులు వృత్తిలో పడాలని ఆశిస్తున్నాం."మద్యం అమ్మకాలు ఆపగలిగితేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది."ఇంకా ఎవ్వరూ మద్యం తాకే పరిస్థితి రాకూడదు. అందుకే కఠిన నిర్ణయం తీసుకున్నాం." ఈ తీర్మానం ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్న నమ్మకం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో కొండాపూర్ పరిధి గ్రామాలు నిరూపించాయి.

## ఇష్టపడి చదవాలి

**-ప్రధానోపాధ్యాయురాలు అనసూయ**



నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి):విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ప్రధానోపాధ్యాయురాలు అనసూయ అన్నారు.గురువారం మండలంలోని జప్తి జానకంపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట ముగింపు కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ మాజీ సర్పంచ్ దేశబోయిన సాయిలు మాట్లాడుతూ..చదువుకొనె స్కూల్ వద్దు చదువుకునే స్కూల్ ముద్దు అని వివరించారు గ్రామం నుండి ప్రవేట్ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనసూయ తోపాటు ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.నూతన అడ్మిషన్లలో మండలానికి జానకంపల్లి పాఠశాల ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు గ్రామం నుండి ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న 25 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించిన ఘనత పాఠశాల ఉపాధ్యాయులదేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు రమేష్,రాకేష్ ,సుప్రియ తో పాటు తదితరులు ఉన్నారు.



# జుక్కల్ పోలీస్ స్టేషన్ తనిఖీ

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (జుక్కల్) జూన్ 19.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి.కేసుల నమోదు, రికార్డుల నవీకరణ సక్రమంగా నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, రిసెప్షన్, రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.అన్ని ప్రార్ధన స్థలాలలో, దేవాలయం, బ్యాంకులో సీసీ కెమెరాలు తప్పనిసరి. కర్ణాటక మరియు మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున అసాంఘిక కార్యకలాపాలకు ఎలాంటి ఆస్కారం ఇవ్వకుండా పూర్తిగా రూపుమాపాలని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర,తెలిపినారు.ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర సూచించారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా జుక్కల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్ తనకు కేటాయించిన గ్రామాన్ని తరచూ సందర్శించి, గ్రామ పరిస్థితులపై పూర్తి సమాచారం సేకరించాలి మరియు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. జుక్కల్ స్టేషన్ కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ప్రాధాన్యత గల ప్రాంతమని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు.భద్రతను బలోపేతం చేయడం కోసం జుక్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులు, మందిరాలు, దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు మరియు అలారంలు ఏర్పాటు చేయాలని, ఇందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ఐ ని ఆదేశించారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి విట్టల్ రెడ్డి, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ జుక్కల్ ఎస్ఐ భువనేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

**-డిఎల్పివో సురేందర్**

నాగిరెడ్డిపేట్,జూన్19(ప్రజాజ్యోతి):గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లోని మొక్కలను సంరక్షించుకోవాలని మండల ప్రత్యేక అధికారి,డిఎల్పివో సురేందర్ అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో నర్సరీని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్బంగా వర్షాకాలంలో మొక్కల పాడవకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కార్తీక్ కు సూచించారు. వర్షా కాలం నేపథ్యంలో గ్రామలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని తెలిపారు.అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వ సహాయం పొందాలని సూచించారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి కార్తీక్ ఉన్నారు.




